పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎస్సీ సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి

మెనూ పాటించకుంటే కఠిన చర్యలు

- ఎస్సీ సంక్షేమాధికారి జైపాల్‌రెడ్డి
- కలెక్టర్ ఆదేశాలతో మోత్కూరు గురుకులం పరిశీలన

మోత్కూరు, జూలై3: మెనూ పాటించక పోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్సీ సంక్షేమాధికారి జైపాల్‌రెడ్డి హెచ్చరించారు. మోత్కూరులోని ఎస్సీ బాలుర గురుకుల విద్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు మెనూ పాటించక పోవడం, వసతుల లేక ఇబ్బందులు పడుతున్న విషయంపై ఈ నెల 2న నమస్తే తెలంగాణలో 'మెనూ పాటించని గురుకులం' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ హనుమంతు కె. జండగే విచారణకు ఆదేశించారు. దాంతో ఎస్సీ సంక్షేమాధికారి జైపాల్‌రెడ్డి గురుకులాల ఆర్‌సీఓ రజనీతో కలిసి పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను, తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్ర శాలలను పరిశీలించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఉన్న గురుకులాన్ని పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటస్వామి ఉన్నారు.

న్యూమాటిక్ ప్లాంటర్‌తో వినియోగించే పత్తి విత్తన ప్యాకెట్లను చూపతున్న డీఏఓ

ఆధునిక పద్ధతుల్లో పంటలను సాగు చేయాలి

-డీఏఓ అనూరాధ

మోత్కూరు, జులై3: ఆధునిక విధానంలో పంటలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో న్యూమాటిక్ ప్లాంటర్‌తో పత్తి విత్తటంపై క్షేత్ర ప్రదర్శనను ప్రొఫెసర్ జయశంకర సార్ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి విధానంలో మాములు పత్తి సాగు చేసిన విధానంతో ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఆస్పత్రివద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రామన్నపేట దవాఖానను వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

రామన్నపేట, జూలై3: రామన్నపేట దవాఖానాను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని, కొత్త భవనాన్ని మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాను సీపీఎం నాయకులు పరిశీలించారు. గత ప్రభుత్వం 50 పడకల దవాఖాన నిర్మాణానికి వేసిన శిలాఫలకంపై నల్లరంగు బట్టను వేసి నిరసన వ్యక్తం చేశారు. కొత్త భవనాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కూరెళ్ల నర్సింహాచారి, నరేందర్. ఆనంద్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ పెట్రోల్ బంక్ త్వరలో ప్రారంభం

- జిల్లా సహకార అధికారి నాగమణి

బంక్‌లో జరుగుతున్న పనులు పరిశీలిస్తున్న నాగమణి

సంస్థాన్ నారాయణపురం, జూలై 3: పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రస్తుతం మూత పడిందని, దానిని త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా సహకార అధికారి నాగమణి తెలిపారు. పెట్రోల్ బంక్‌లో జరుగుతున్న పనులను బుధవారం ఆమె పరిశీలించారు. గతంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెట్రోల్ బంక్‌లు కంజ్యూమర్ బంక్‌లుగా ఉండడంతో నష్టాలు వచ్చాయని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం వాటిని కూడా రిటైల్ బంక్‌లుగా మార్చడంతో తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755
ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది
★యానల స్వరూపరాణి W/o సత్యనారాయణరెడ్డి, ఇ.నెం. 6-7-184, శివాజినగర్, నల్లగొండ (Town) & (Dist.) నివాసికి చెందిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ (No. 1266/1995) నల్లగొండ నుండి కంచనపల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర: సెల్: 9666323319.
NT-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సర్లగొండ : 9182777626 | సర్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వీడ్కోలు

భూదాన్‌పోచంపల్లి : ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి



వలిగొండ ఎంపీపీ నూతి రమేశ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

రామన్నపేట (వలిగొండ),జూలై 3 : వలిగొండ మండలంలోని నర్సయ్యగూడెం గ్రామంలోని అమరావతి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు మండల కేంద్రంతోపాటు అరూరు, వెంకటాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్, జడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, ఎంపీటీసీలు తుమ్మల వెంకట్‌రెడ్డి, పల్సం రమేశ్, మోటె నర్సింహ, చేగూరి భారతమ్మా గోపాల్, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మండల ప్రజాప్రతినిధులకు సన్మానం

రాజాపేట, జూలై 3 : పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గోపగాని బాలమణి, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు రాపోలు కవితాతిరుపతిరెడ్డి, సుమలతాలక్ష్మారెడ్డి, త్యాగల శ్రీలత, మౌనికను శాలువాలతో సన్మానించి మెమొంటో అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ దినకర్, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవీ శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్, మండల, పట్టణ అధ్యక్షులు పార్టీ సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్లు కందాడి భూపాల్‌రెడ్డి, అందేల లింగంయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, బండారు ప్రకాష్‌రెడ్డి, చౌటుప్పల్ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట : ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న అధికారులు,ఉద్యోగులు

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వీరేశం

ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట, జూలై3: గ్రామాల అభివృద్ధికి పారదర్శకంగా కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని పల్లివాడ, ఎన్నారం, కక్కిరేణి, దుబ్బాక గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారిని శాలువాలు, పూలమాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూసబాలమణీ నర్సయ్య, జడ్పీటీసీ పున్న జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, నార్మక్స్ డైరక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌తో రమేశ్

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్వీ నాయకుడు

సంస్థాన్ నారాయణపురం, జూలై 3: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేశ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లి క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- పీఎన్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్

భువనగిరి కలెక్టరేట్, జూలై 3 : కళాకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు ఉచిత బస్‌పాస్ అందించాలని, రూ.4వేల పింఛన్ ఇవ్వాలని, అర్హులైన కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం జిల్లా అధికారి నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల శంకర్, కళాకారులు జి. ఏలేంద్ర, కళ్లెపు అండాలు, డి. సరితామణెమ్మ, అండాలు, సీహెచ్ కవిత పాల్గొన్నారు.

పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు

- జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక

జడ్పీటీసీలతో చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు

సూర్యాపేట, జూలై 3 : పదవికే విరమణ అని ప్రజా సేవకు కాదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు అన్నారు. స్థానిక జడ్పీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం అనంతరం పదవీ కాలం ముగుస్తున్నందున జడ్పీ చైర్‌పర్సన్, సభ్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారం ప్రజా సేవకు ఎంతో తోడ్పడిందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా చెప్పిన పనులన్నీ అధికారులు పూర్తి చేశారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వీవీ అప్పారావు, డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సన్మానం

కోదాడ రూరల్ : మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, ఎంపీటీసీలను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, మాజీ ఎడమ కాల్వ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరావు, ముత్తవరపు పాండురంగారావు, ఎస్‌కే అల్తాఫ్ హుస్సేన్, సాధినేని అప్పారావు, వంగవీటి రామారావు, ఎస్‌కే ఉద్దండు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకం : ఎంపీపీ, జడ్పీటీసీ

సూర్యాపేట రూరల్ : ప్రజలకు సేవ చేయడం ఆనందదాయకమని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వారిని సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ బాలకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారం : ఎంపీపీ కవిత

తుంగతుర్తి, : ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యలను పరిష్కరించామని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, తాసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, ఎంఈఓ బోయిన లింగయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సహకారం మరువలేనిది : ఎంపీపీ

హుజూర్‌నగర్‌రూరల్ , జూలై 3 : మండలాభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సంఘమిత్ర భవన ఆధునీకరణ, అభివృద్ధి పనులకు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ లావణ్య, ఏపీఎం తుమ్ముల స్వరూప, డీసీఎంఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల మధ్యే ఉంటా : ఎంపీపీ పార్వతి

మఠంపల్లి, జూలై 3 : నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని ఎంపీపీ ముడావత్ పార్వతి కొండానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం చేశారు. రిటైర్డ్ ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, నాయకులు సాముల శివారెడ్డి, మంజూనాయక్, ఆదూరి కిషోర్‌రెడ్డి, వెంకటనారాయణ, చిలక గురవయ్య, బచ్చలకూరి బాబు, నాగునాయక్, ఆయాశాఖల అధికారులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ వార్డుమెంబర్లు పాల్గొన్నారు.



ఎంపీపీ, జడ్పీటీసీలను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ నందలాల్

సూర్యాపేట, జూలై 3 : అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై విద్యా శాఖ, ఇంజినీర్లతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 23 మండలాల్లో గుర్తించిన 330 పాటశాలల్లో నిర్దేశించిన సమయానికి మైనర్ పనులు పూర్తి చేయాలని, మరమ్మతులకు రూ.6.13 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. పనుల పురోగతిపై వారానికోసారి నివేదిక అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సీఐ రాజశేఖర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజశేఖర్

సూర్యాపేట అర్బన్, జూలై 3 : ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట సీఐ రాజశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సైబర్ నేరాలపై ఆవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటివి ఎవరికి చెప్పవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సైదులు, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సీఐ రాజశేఖర్

సూర్యాపేట అర్బన్, జూలై 3 : ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట సీఐ రాజశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సైబర్ నేరాలపై ఆవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటివి ఎవరికి చెప్పవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సైదులు, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరుపాలి : ఎస్ఎఫ్ఐ

సూర్యాపేట ఏరియా దవాఖాన ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 3 : ఆత్మకూర్.ఎస్ మండలం ఎస్సీ హాస్టల్‌లో 7వ తరగతి విద్యార్థి శ్యామ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, టీజేఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జనరల్ దవాఖాన ఎదుట శ్యామ్ బంధువులతో కలసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. విద్యార్థి మృతిపై అనేక అనుమానాలున్నాయని, డెడ్ బాడీని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా దవాఖానకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, వాచ్‌మెన్, కేర్ టేకర్ లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లపై జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రతి రోజూ హాస్టళ్లను సందర్శించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, జిల్లా నాయకులు తాళ్ల వినయ్, యాతాకుల ప్రవీణ్, వేణు, వెంకట్, అరుణ్, శివ, వంశీ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

సూర్యాపేట అర్బన్, : విద్యార్థి శ్యామ్ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. మృతికి కారకులను సస్పెండ్ చేసి, విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఏరియా దవాఖానలో బుధవారం విద్యార్థి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

వీధుల్లో పర్యటిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

చింతలపాలెం, జూలై 3 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో బుధవారం ఆయన పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ డయేరియా లక్షణాలున్న ఇద్దరిని గుర్తించి మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు వెళ్లాలని రిఫర్ చేశారు. మండల కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట హెల్త్ అసిస్టెంట్లు విజయకుమారి, కల్యాణి, ఆశ కార్యకర్తలు నిర్మల జ్యోతి, విజయకుమారి, సరోజ, నిర్మల తదితరులు ఉన్నారు.

బోలే బాబాను అరెస్ట్ చేయాలి : ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, జూలై 3 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హత్రాస్ జిల్లా పుల్ రఘూ గ్రామంలో జరిగిన సత్సంగ్ కార్యక్రమంలో 120 మంది మృతికి కారణమైన బోలె బాబాను తక్షణమే అరెస్టు చేయడంతో పాటు ఆ కార్యక్రమంపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బోలె బాబా పాద ధూళి సేకరించే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాలన్నారు. మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కర్రీ సతీశ్‌రెడ్డి, ఊదర వెంకన్న, తక్కెళ్ల నాగార్జున ఉన్నారు.

PUBLIC NOTICE
The general public here by informed that my client **Smt. ANGOTHU ROJA, W/o. Late. RAMAVATH DEEPLA**, aged about 29 years, Occupation: House Wife, Presently residing at: H.No. 8-106, Mythrimeadows Colony, Injapur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State-501510. Aadhaar No. **4373 4943 2220**, Mobile No. 8121239256, that my client already purchased the Open Land bearing **Plot No. 56**, admeasuring **166.66 Sq. Yards** or 139.33 Sq. Mtrs., **in Survey No's. 90, 90/^ROO, 90^B, 90/^LU, 90/^LOO, 90/^D, 90/^E, 90/^F/1, 90/^F/2, 91, 91/^D, 91/^E, 91/^E, 91/^E, 91/^E, 91/^LOO, 91/^F/2, 91/^B, 91/^LU, 91/^F/1, 91/^E, 91/^RU, 91/^ROO, 90/^B and 91/^B of "BRUNDAVANAM-IX" Situated at BHONGIR VIL